సాక్షి
కాకినాడ
బుధవారం | 12 ఏప్రిల్ | 2023



రూ.లక్ష అందజేత


ఆత్రేయపురం: ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి ఆలయ అభివృద్ధికి విజయవాడకు చెందిన జి.దుర్గావరప్రసాద్ మూర్తి, పద్మజ దంపతులు రూ.లక్ష విరాళం ఈఓ చైతన్యకృష్ణకు మంగళవారం అందజేశారు.



నిత్యాన్నదానానికి విరాళం

పిఠాపురం: పాదగయ క్షేత్రంలోని కుక్కుటేశ్వర స్వామి శాశ్వత అన్నదానం కోసం సువర్చల రత్న కుమారి(కొవ్వూరు) మంగళవారం రూ.1,00,116 విరాళం అందించినట్టు ఈఓ శ్రీనివాస్ తెలిపారు.

డెల్టాలకు 6,750 క్యూసెక్కులు



ధవళేశ్వరం: కాటన్ బ్యారేజీ నుంచి గోదావరి డెల్టా కాలువలకు మంగళవారం 6,750 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. ఇందులో తూర్పు డెల్టాకు 2,000, మధ్య డెల్టాకు 950, పశ్చిమ డెల్టాకు 3,800 క్యూసెక్కులు వదిలారు. బ్యారేజీ వద్ద నీటిమట్టం 5.15 అడుగులుగా ఉంది.



న్యూస్‌రీల్

ముఖ్యమంత్రి కొవ్వూరు పర్యటన వాయిదా

కొవ్వూరు: తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులో ఈనెల 14న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పర్యటన వాయిదా పడినట్లు రాష్ట్ర హోమ్ మంత్రి తానేటి వనిత మంగళవారం రాత్రి తెలిపారు. మేనెల మొదటి వారంలో ముఖ్యమంత్రి పర్యటన ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. రాష్ట్రంలో వలంటీర్లు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా వలంటీరుకు వందనం పేరుతో బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. మే నెలలో ముఖ్యమంత్రి పర్యటన తేదీ త్వరలో ప్రకటిస్తామన్నారు.

రత్నగిరిపై ఇద్దరు ఉద్యోగుల సస్పెన్షన్

అన్నవరం: అన్నవరంలోని శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉన్నారన్న కారణంగా ఇద్దరు ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ ఈఓ ఎస్ఎస్ చంద్రశేఖర్ అజాద్ మంగళవారం ఆదేశాలిచ్చారు. బైపాస్ రోడ్‌లోని సత్యదేవుని నమూనా ఆలయం వద్ద ప్రసాదం కౌంటర్‌లో విధులు నిర్వహించాల్సిన సుబ్బారావు వేరొక వ్యక్తికి కౌంటర్‌లో డ్యూటీ అప్పగించి విధులకు గైర్హాజర్ అయినట్లు అధికారుల తనిఖీలో తేలింది. చలపతి అనే ఉద్యోగి కూడా కౌంటర్‌లో నగదు దుర్వినియోగం చేసినట్టు విచారణలో తేలింది. దీంతో ఆ ఇద్దరు ఉద్యోగులను సస్పెండ్ చేశారు.

14న సీనియర్స్ క్రికెట్ జట్టు ఎంపిక

నాగమల్లితోట జంక్షన్(కాకినాడ సిటీ): జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 14న సీనియర్స్ పురుషుల క్రికెట్ జట్టు ఎంపిక జరుగుతుంది. జిల్లా సంఘ కార్యదర్శి సత్యన్నారాయణ మంగళవారం ఈమేరకు ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఆర్ఎంసీ క్రీడామైదానంలో ఉదయం 8 గంటలకు ఎంపికలు ప్రారంభమవుతాయన్నారు. ఆసక్తి గల వారు ఎంపికలకు హాజరుకావాలని ఆయన కోరారు.

ఈవీఎంల గోడౌన్‌కు అనువైన ప్రాంతం గుర్తింపు

సీటీఆర్ఐ (రాజమహేంద్రవరం): జిల్లాకు చెందిన ఈవీఎంలను భద్రపరచడానికి గోడౌన్ నిర్మాణం కోసం అనువైన ప్రాంతాన్ని గుర్తించామని కలెక్టర్ మాధవీలత అన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మంగళవారం కలెక్టర్లతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్, డీఆర్వో హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ రాజమహేంద్రవరం కేంద్రంగా ఏర్పాటు చేసిన తూర్పుగోదావరి జిల్లాల్లోని ఏడు నియోజకవర్గాలకు చెందిన ఈవీఎంలు, ఇతర అనుబంధ సామగ్రి భద్రపర్చడానికి అనువైన ప్రాంతం గుర్తించామన్నారు. దానికి సబంధించిన ప్రతిపాదనలు పంపుతున్నట్లు తెలిపారు.

ముగిసిన జాతీయ సదస్సు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం సిటీ): ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో జరుగుతున్న మహిళా సాధికారత జాతీయ సదస్సు మంగళవారం ముగిసింది. దీనికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ సీహెచ్ కృష్ణ మాట్లాడుతూ వ్యాపారం నిర్వహిస్తున్న వ్యవస్థాపకులు వాళ్ల అనుభవాలు వివరించడం ద్వారా విద్యార్థులు వ్యాపారవేత్తలుగా రాణించడానికి ఉపయోగపడతాయన్నారు.

ఐదు ప్రపంచ రికార్డులు సాధించిన ప్రతాప్

సఖినేటిపల్లి: తిరుపతిలో రెండు రోజులు కొనసాగిన ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాల సందర్భంగా మండల పరిధిలోని వీవీ మెరక గ్రామానికి చెందిన శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ఐదు ప్రపంచ రికార్డులను సొంతం చేసుకున్నారు. ఆయన సారథ్యంలో శ్రీశ్రీ కళావేదిక, చేజర్ల ఇంద్రాణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 48 గంటల పాటు ఏకధాటిగా ప్రపంచ రికార్డులు లక్ష్యంగా తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో సాహితీ బ్రహ్మోత్సవాలు కొనసాగాయి. వివరాలను తిరుపతి నుంచి వాట్సాప్ ద్వారా మీడియాకు ప్రతాప్ మంగళవారం వివరించారు. దేశవ్యాప్తంగా సుమారు 2 వేల మంది కళాకారులు ఏకధాటిగా వేదికపై తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించారు. కవితా గానాలు, నృత్య ప్రదర్శనలు చేశారు.

అగ్రవర్ణ పేదలకు సాయం



- నేడు ఈబీసీ నేస్తం నిధుల విడుదల
- ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున సాయం
- జిల్లా వ్యాప్తంగా లబ్ధిదారుల గుర్తింపు
- వ్యక్తిగత ఖాతాల్లో ఆర్థిక సాయం జమ

కాకినాడ సిటీ: అగ్రవర్ణ పేదలకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యే వారిని ఆదుకునేందుకు బృహత్తర పథకం అమలు చేస్తోంది. 'ఈబీసీ నేస్తం' పేరుతో ఒక్కో మహిళకు రూ.15 వేలు చొప్పున ఆసరా కల్పిస్తోంది. నేరుగా వారి ఖాతాల్లో జమ చేసి చేయూతనందిస్తోంది. ఇప్పటికే ఒక విడత నిధులు మంజూరు చేసింది. రెండో విడత జమ చేసేందుకు సర్వం సిద్ధం చేసింది. మార్కాపురం కేంద్రంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం ఈ పథకానికి బటన్ నొక్కి ప్రారంభించనున్నారు. అనంతరం జిల్లా కేంద్రంలో కార్యక్రమాన్ని కొనసాగిస్తారు.

జిల్లాలో ఇలా...

అగ్రవర్ణ పేదలకు ఒక్కొక్కరికి రూ.15 వేలు చొప్పున మూడేళ్లలో రూ.45,000 మహిళల ఖాతాల్లో జమ చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. అందుకు 45 ఏళ్ల నుంచి 60 ఏళ్ల లోపు మహిళలను అర్హులుగా గుర్తించారు. వీరికి ఇప్పటికే తొలి విడత నిధులు మంజూరు చేశారు. రెండో దశలో ఖాతాల్లో జమ చేసేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రభుత్వం విడుదల చేసిన నిధులతో మహిళలు స్వయం ఉపాధి పొందుతున్నారు. చిన్నపాటి బంకు పెట్టుకుని జీవనం సాగిస్తున్నారు.

హామీ ఇవ్వకపోయినా..

పాదయాత్ర సమయంలో 'వైఎస్సార్ ఈబీసీ నేస్తం' పథకం అమలు చేస్తామని సీఎం జగన్ హామీ ఇవ్వలేదు. అయినా అగ్రవర్ణాల్లోనూ పేద మహిళలకు ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. అందుకు అనుగుణంగానే పథకం ప్రవేశ పెట్టారు. ఏడు నియోజకవర్గాల పరిధిలో 21 మండలాలులబ్ధిదారులు జాబితాను అధికారులు ఇప్పటికే సిద్ధం చేశారు. ఈబీసీలలో ప్రధానంగా కమ్మ, రెడ్డి, బ్రాహ్మణ, ఆర్యవైశ్య, క్షత్రియ, వెలమ, సామాజిక వర్గాలతో పాటు ఇతర అగ్రవర్ణాల్లోని పేదలకు పథకం వర్తింప చేశారు.

మండలాల వారీగా లబ్ధిదారుల వివరాలు

మండలం	ఆర్యవైశ్య	బ్రాహ్మణులు	కమ్మ	క్షత్రియ	రెడ్డి	వెలమ	ఇతరులు
గండేపల్లి	52	22	540	5	39	2	0
గొల్లప్రోలు	5	48	14	0	40	100	0
జగ్గంపేట	3	101	48	166	59	9	4
కాజులూరు	3	25	35	15	34	185	11
కాకినాడ	41	685	488	97	73	64	23
కాకినాడ రూరల్	35	204	265	115	168	49	28
కరప	0	57	59	71	15	2	0
కిర్లంపూడి	84	29	2	4	6	40	0
కోటనందూరు	1	60	14	2	4	0	0
పెదపూడి	7	39	53	384	27	421	0
పెద్దాపురం	5	170	95	570	10	13	0
పిఠాపురం	13	158	91	3	5	170	4
ప్రత్తిపాడు	4	61	20	2	33	0	1
రౌతులపూడి	0	44	7	0	1	3	0
సామర్లకోట	19	157	82	718	28	11	25
శంఖవరం	5	65	29	2	3	8	2
తాళ్లరేవు	3	61	49	20	92	32	0
తొండంగి	1	50	33	54	30	4	0
తుని	9	221	82	5	109	37	1
యూకొత్తపల్లి	3	25	31	2	8	904	19
ఏలేశ్వరం	2	129	23	11	12	3	4

ఏర్పాట్లు పూర్తి



అగ్రవర్ణ పేద మహిళలకు ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం ఈబీసీ నేస్తం పథకంలో సాయం అందిస్తుంది. ఈ కార్యక్రమాన్ని సీఎం జగన్‌మోహన్ రెడ్డి మార్కాపురంలో ప్రారంభిస్తారు. బుధవారం ఈ కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో నిర్వహిస్తాం. ఇందుకు అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశాం.

– పీఎస్.రమేష్‌బాబు, జిల్లా కార్పొరేషన్ ఇన్‌చార్జి

ప్రమాద బాధితులకు ప్రభుత్వం బాసట

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత



టైకీ ఇండస్ట్రీస్‌లో మరణించినవారి బాధిత కుటుంబాలకు సీఎం సహాయనిధి చెక్కులు అందజేసిన జిల్లా కలెక్టర్ కృతికాశుక్లా, ఎమ్మెల్యే కురసాల కన్నబాబు

కాకినాడ సిటీ: పారిశ్రామిక ప్రమాద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటోందని కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా, రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు చెప్పారు. 2021లో టైకీ ఇండస్ట్రీస్‌లో జరిగిన ప్రమాదంలో మరణించిన ఇద్దరు కార్మికులు, గాయపడిన నలుగురు కార్మికులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి రూ.24 లక్షలు ఆర్థిక సహాయం మంజూరైందని వారు తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కోర్టు హాల్‌లో ఈ చెక్కులను అందజేశారు. ప్రమాదంలో మరణించిన కాకర్ల సుబ్రహ్మణ్యం, తోటకూర వెంకటరమణ కుటుంబ సభ్యులకు రూ.10 లక్షలు చొప్పున అందజేశారు. గాయపడిన కలగ సత్య సాయిబాబు, కుడిపూడి శ్రీనివాసరావు, నమ్మి సింహాద్రి రావు, రేగెల్ల రాజ్ కుమార్ కుటుంబ సభ్యులకు రూ. లక్ష చొప్పున చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దురదృష్టవశాత్తు పరిశ్రమల్లో జరిగిన ప్రమాదాలలో నష్టపోయిన వారిని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందన్నారు.

పరిహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ప్రమాద బాధితులకు ప్రభుత్వ పరంగా పూర్తి భరోసా కల్పించాలనేది ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆకాంక్ష అని ఎమ్మెల్యే కురసాల కన్నబాబు అన్నారు. సీఎంఆర్ఎఫ్ సాయంతో కలిపి మరణించిన వారి కుటుంబాలకు రూ.50 లక్షలు చొప్పున, తీవ్రంగా గాయపడిన వారి కుటుంబాలకు రూ.11 లక్షలు చొప్పున, గాయపడిన వారి కుటుంబాలకు రూ.6 లక్షలు చొప్పున సహాయం అందినట్లు వివరించారు. పరిహారం సొమ్మును సద్వినియోగం చేసుకొని కుటుంబాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్‌వో కె.శ్రీధర్‌రెడ్డి, కాకినాడ రూరల్ మండలం తహసీల్దార్ మురార్జీ తదితరులు హాజరయ్యారు.

ఫూలే సేవలు చిరస్మరణీయం



తునిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి దాడిశెట్టి రాజా, సీపీ సుధారాణి, బీసీ నాయకులు



ఫూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంపీలు బోస్, గీత, తదితరులు

- మంత్రి దాడిశెట్టి రాజా
- సావిత్రీబాయి ఫూలే విగ్రహావిష్కరణ

తుని: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి మహాత్మా జ్యోతిరావు ఫూలే, సావిత్రి బాయి ఫూలే చేసిన సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖమంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. మంగళవారం స్థానిక రాజా రాజబాబు మున్సిపల్ పార్కు వద్ద బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో జ్యోతిరావు ఫూలే జయంతిని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి దాడిశెట్టి రాజా, మున్సిపల్ చైర్‌పర్సన్ ఏలూరి సుధారాణి జ్యోతిరావు ఫూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, సావిత్రీ బాయి ఫూలే విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీ ఐక్యవేదిక అధ్యక్షుడు పక్కుర్తి గోవిందరావు ఆధ్వర్యంలో జరిగిన సభలో మంత్రి రాజా మాట్లాడారు. సమాజ సేవ, మహిళల హక్కులు, విద్య, చైతన్యం తీసుకురావడంలో జ్యోతిరావు ఫూలే దంపతుల కృషి ఎనలేనిదని కొనియాడారు. ఇటువంటి మహనీయులను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బీసీ ఐక్యవేదిక కార్యక్రమాల నిర్వహణకు స్థలం కేటాయించి, నిధులు సమకూరుస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మహిళలకు దుస్తులు అందజేశారు. రాష్ట్ర పెరికి కార్పొరేషన్ చైర్మన్ పురుషోత్తం గంగా భవాని, తుని పట్టణ, తునిరూరల్ మండల పార్టీ అధ్యక్షుడు రేలంగి రమణాగౌడ్, పోతల రమణ, ఎంపీపీ లగుడు శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ యువజన విభాగం తుని నియోజకవర్గం అధ్యక్షుడు ఏలూరి బాలు, బీసీ నాయకులు కర్రెల్ల గణపతిరావు, అత్తి రాము, నేరెళ్ల సత్యనారాయణ, డాక్టర్ కోటిబాబు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సంస్కర్త జ్యోతిరావు ఫూలే ఎంపీలు బోస్, గీత నివాళులు

కాకినాడ సిటీ: దేశంలో సాంఘిక, సామాజిక సంస్కర్త జ్యోతిరావు ఫూలే అని రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ నివాళులర్పించారు. జ్యోతిరావు ఫూలే జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జీజీహెచ్, మెక్లారిన్ స్కూల్ రోడ్ల కూడలిలోని ఆయన విగ్రహానికి ఎంపీలు బోస్, వంగాగీత, కలెక్టరు డాక్టర్ కృతికా శుక్లా, ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు, ఎమ్మెల్యేలు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, కుడా చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి ఇతర ప్రజాప్రతినిధులు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా బోస్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల ప్రజలకు సాంఘిక న్యాయం, సమాన హక్కుల కోసం సత్యశోధక సమాజాన్ని స్థాపించిన గొప్ప సంస్కర్త జ్యోతిరావు ఫూలే అన్నారు. సామాజిక వ్యవస్థ చిన్నాభిన్నంగా ఉన్న ఆ రోజుల్లో బడుగు బలహీన వర్గాల ఉన్నతికి దాదాపు 16 పాఠశాలలను ప్రారంభించారన్నారు. భార్య సావిత్రి బాయి ఫూలేకు విద్య నేర్పంచడమే కాకుండా ఆమెను ఆధునిక భారత దేశంలో ప్రథమ ఉపాధ్యాయినిగా తీర్చిదిద్దారన్నారు. విద్య ఒక్కటే బానిసత్వం నుంచి దూరం చేస్తుందని చాటారన్నారు. ఫూలే ఆశయాల సాధనకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. వంగా గీత మాట్లాడుతూ అట్టడుగు వర్గాలు, బలహీనవర్గాల మీద జరుగుతున్న అన్యాయాలపై అమానవీయ సంఘటనల మీద పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావు ఫూలే అని శ్లాఘించారు. కార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు మెంబర్ షేక్ అబ్దుల్ బషీర్ రుద్దీన్, కాకినాడ ఆర్డీవో బీవీ రమణ, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి టీవీబీ ప్రసాద్, కాకినాడ అర్బన్ తహసీల్దార్ సీతాపతి రావు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మిస్టర్ ఇండియా క్లాసిక్ ఛాంపియన్‌గా దుర్గాప్రసాద్

అన్నవరం: న్యూఢిల్లీలో ఇటీవల జరిగిన మిస్టర్ ఇండియా క్లాసిక్ జాతీయస్థాయి బాడీబిల్డింగ్ పోటీలలో అన్నవరానికి చెందిన జీ దుర్గాప్రసాద్ 90 కేజీల కేటగిరిలో మొదటి స్థానం పొందాడు. మిస్టర్ ఇండియా క్లాసిక్ ఛాంపియన్‌గా నిలిచాడు. శరీరసౌష్టవం పోటీలలో 5.9 క్యాటగిరిలో కూడా మొదటి స్థానం సాధించాడు. ఆయనకు మిస్టర్ వరల్డ్ అవార్డు పొందిన మనీష్ లోహియా మెమెంటో, సర్టిఫికెట్స్ అందచేశారు. పలువురు ప్రముఖులు అభినందించారు.



దుర్గాప్రసాద్‌కు అవార్డులు, మెమెంటో బహూకరిస్తున్న దృశ్యం

నిర్యాణం



15-09-1927 09-04-2023

శ్రీ మాదిరెడ్డి సుబ్బారావు గారు
మాదిరెడ్డి కాంప్లెక్స్, సాలిపేట, కాకినాడ

ప్రముఖ న్యాయవాది, మానవత్వపు విలువలకు నిలువెత్తు నిదర్శనం,
కళలకు, సాహిత్యానికి, సంగీతానికి తన వంతు సేవ చేసిన మహనీయుడు,
'మహాధర్మదాత' శ్రీ మాదిరెడ్డి సుబ్బారావు గారు
ది.09-04-2023 ఆదివారము నాడు స్వర్గస్థులైనారు

భార్య : మాదిరెడ్డి కృష్ణవేణి
కుమారుడు : మాదిరెడ్డి సీతారామయ్య కోడలు : మాదిరెడ్డి సీతాలక్ష్మి
కుమార్తెలు : నాయని సుజాత అల్లుళ్లు : నాయని విశ్వనాథ్, హైదరాబాద్
పోకల రమాదేవి డా॥ పోకల విజయ్ టెక్సాస్, USA
మనుమలు, మనుమరాండ్రు మరియు మునిమనుమలు, మునిమనుమరాండ్రు
డా॥ వాడ్రేవు రవి - డా॥ వాడ్రేవు లలిత

అంతిమయాత్ర : ది 12-4-2023 బుధవారం ఉదయం 10 గంటలకు కాకినాడ, సాలి పేట, మాదిరెడ్డి కాంప్లెక్స్ నుండి బయలుదేరును. కావున తెలియజేయడమైనది.

జూన్ 30 వరకు 'జన సురక్ష' శిబిరాలు

కాకినాడ సిటీ: అర్హులందరికీ ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన అందించేలా మంగళవారం నుంచి జూన్ 30 వరకు పంచాయతీ స్థాయిలో ప్రత్యేక శిబారాలు నిర్వహిస్తున్నట్టు జేసీ ఇలక్కియ తెలిపారు. కలెక్టరేట్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయా శిబిరాలనకు అవసరమైన సామగ్రిని ఆమె ఆవిష్కరించారు. 385 గ్రామ పంచాయతీల స్థాయిలో ప్రత్యేకంగా శిబిరాలు నిర్వహించాలని, గ్రామ సచివాలయాల సిబ్బంది, వలంటీర్లను సమన్వయం చేసుకుంటూ పథకాల ప్రయోజనాలను వివరించాలని ఆమె సిబ్బందికి సూచించారు. జెడ్పీ సీఈవో సత్యనారాయణ, ఎల్‌డీఎం సీహెచ్ఎస్వీ ప్రసాద్, లీడ్ బ్యాంకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ రీజనల్ హెడ్ డీవీ రంగారావు తదితరులు హాజరయ్యారు.

మహిళాపోలీసులకు ఎస్పీ ప్రశంస



ఎస్పి రవీంద్రనాథ్‌బాబు నుంచి ప్రశంసా పత్రాలు, నగదు రివార్డులు అందుకున్న మహిళా సిబ్బంది

కాకినాడ క్రైం: జిల్లా పరిధిలోని పలువురు మహిళా పోలీసుల్ని ఎస్పీ రవీంద్రనాథ్‌బాబు అభినందించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఐదుగురు మహిళా పోలీసులకు ప్రశంసా పత్రాలిచ్చి నగదు రివార్డులు అందజేశారు. మార్చిలో గంజాయి కేసుల్లో నిందితులుగా ఉన్న నిందితులను పట్టుకోవడంతోపాటు బాల్య వివాహాలను అడ్డుకోవడం, మానసిక స్థితి లోపించిన మహిళను గుర్తించి, సంరక్షించి వారి బంధువులకు అప్పగించడం వంటి చర్యల ద్వారా ఈ ఐదుగురు ఉన్నతాధికారుల ప్రశంసలు పొందారు. ప్రశంసలు పొందినవారిలో పాలెపు నిథిలారాజ్, రౌతులపూడికి చెందిన జి.చిన్నారి(బెండపూడి), ఎస్ గాయత్రి(తిరుమాలి), నవ్యశ్రీ(కాకినాడ దుగ్గిరాల), గంగాభవాని(మాధవపట్నం) ఉన్నారు.

పాఠ్య పుస్తకాలొచ్చేస్తున్నాయ్..

- సర్కారు ముందుచూపుతో మేల్కొన్న విద్యాశాఖ
- ఉమ్మడి జిల్లాకు 46.36 లక్షలు అవసరం
- ఇప్పటికే జిల్లాకు చేరిన 11 లక్షలు



పాఠ్య పుస్తకాలు

రాయవరం: పాఠశాలలు పునఃప్రారంభించే సమయానికి ప్రతి విద్యార్థి చేతిలో పాఠ్య పుస్తకం ఉంచేందుకు ప్రభుత్వం ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే చర్యలు ప్రారంభించింది. పాఠ్య పుస్తకాల పంపిణీలో చిన్నపాటి తప్పిదం లేకుండా ఉండేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోంది. పాఠశాల ప్రారంభం రోజునే పాఠ్య పుస్తకం, జగనన్న విద్యాకానుక కిట్లు అందించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా విద్యాశాఖ అడుగులు వేస్తోంది. గత ప్రభుత్వాల్లో విద్యా సంవత్సరం ప్రారంభమైన నాటి నుంచి విద్యా సంవత్సరం ముగిసే వరకు పాఠ్య పుస్తకాలు పాఠశాలలకు వస్తూనే ఉండేవి. పాఠ్య పుస్తకాలు సమయానికి ఇచ్చే విధంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా ఈ ఏడాది కూడా పాఠ్య పుస్తకాలను విద్యా సంవత్సరం ప్రారంభం రోజునే ఇచ్చే విధంగా వాటి ముద్రణ, సరఫరా ప్రారంభించారు. ఈ ఏడాది ఏప్రిల్‌లోనే పాఠ్య పుస్తకాలు జిల్లా గోదాంకు రావడం ప్రారంభించాయి.

పాఠ్య పుస్తకం కరదీపిక

ఉపాధ్యాయుడు పాఠం బోధించాలన్నా..విద్యార్థి పాఠం నేర్చుకోవాలన్నా పాఠ్య పుస్తకం తప్పనిసరి. పాఠ్య పుస్తకం కరదీపికగా భావిస్తారు. అటువంటి పాఠ్య పుస్తకాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. పాఠ్య పుస్తకంలో క్యూఆర్ కోడ్‌ను కూడా ముద్రిస్తున్నారు. క్యూఆర్ కోడ్ సహాయంతో పాఠ్యాంశానికి సంబంధించిన అదనపు సమాచారాన్ని కూడా పొందేందుకు వీలవుతోంది. విద్యార్థుల వీపులపై భారం పడకుండా ఉండేందుకు, సెమిస్టర్ విధానాన్ని కూడా ప్రస్తుత ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చింది. ఈ ఏడాది రెండు సెమిస్టర్లుగా పాఠ్య పుస్తకాలను ముద్రిస్తున్నారు. గతేడాది 1–8 తరగతులకు సెమిస్టర్ విధానం అమలు చేయగా, ఈ ఏడాది తొమ్మిదో తరగతికి కూడా సెమిస్టర్ విధానం అమలు చేస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వం పాఠ్య పుస్తకాల్లో బైలింగ్విష్ విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చింది. ఒక పేజీలో ఇంగ్లిషు, ఒక పేజీలో తెలుగు పాఠ్యాంశాన్ని ముద్రించి ఇవ్వడం వల్ల విద్యార్థులు ఈజీగా ఏ మీడియంలోనైనా చదువుకునే వీలుంటోంది.

మూడు మీడియం విద్యార్థులకు..

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 3,190 ప్రాథమిక, 361 ప్రాథమికోన్నత, 634 ఉన్నత పాఠశాలలు, 14 హయ్యర్ సెకండరీ పాఠశాలల విద్యార్థులకు ఏటా ఉచితంగా పాఠ్య పుస్తకాలను ప్రభుత్వం సరఫరా చేస్తోంది. జిల్లాలో ఒకటి నుంచి పదో తరగతి వరకు ఉన్న సుమారు 4.80 లక్షల మంది తెలుగు, ఇంగ్లిషు, ఉర్దూ మీడియం విద్యార్థులకు ఈ ఏడాది 46.36 లక్షల పాఠ్య పుస్తకాలు అవసరమని జిల్లా విద్యాశాఖ గుర్తించింది. బొమ్మూరులోని పుస్తక గొడౌన్‌లో ఇప్పటికే గత విద్యా సంవత్సరం సరఫరా చేయగా సుమారు రెండు లక్షల పాఠ్య పుస్తకాలు నిల్వ ఉన్నాయి. ఒకటి నుంచి 10వ తరగతి వరకు మొత్తం 173 వరకు టైటిల్స్ సరఫరా కావాల్సి ఉంది. 1–9 తరగతులకు పాఠ్య పుస్తకాలను సెమిస్టర్–1, సెమిస్టర్–2 సరఫరా చేస్తున్నారు. పదో తరగతి విద్యార్థులకు తెలుగు, ఇంగ్లిషు మీడియంలో సరఫరా చేస్తున్నారు.

గోదాంకు చేరుతున్న పుస్తకాలు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోని ఏడు మండలాల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు 46.36 లక్షల పాఠ్య పుస్తకాలు అవసరమని గుర్తించారు. సర్కారు ప్రాధాన్యతను గుర్తెరిగిన అధికారులు ఒక అడుగు ముందుకు వేసి, వేసవి సెలవులు ముగిసే లోపు పాఠ్య పుస్తకాలను గోదాంకు చేర్చే పనిలో ఉన్నారు. ఈ ఏడాది మార్చి 31 నుంచి దఫదఫాలుగా ఇప్పటికే 11 లక్షల పాఠ్య పుస్తకాలు జిల్లా పుస్తక గోదాంకు చేరుకున్నాయి. ఈ నెలాఖరుకు దాదాపుగా లక్ష్యానికి సగానికి పైగా పాఠ్య పుస్తకాలు వచ్చే అవకాశమున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. వేసవి సెలవులు ముగిసే నాటికి జిల్లా కేంద్రానికి..అక్కడి నుంచి మండల స్టాక్ పాయింట్లకు పాఠ్య పుస్తకాలను చేరవేసి, పాఠశాలల పునఃప్రారంభించే రోజునే విద్యార్థుల చేతికి అందజేయాలనే లక్ష్యంగా విద్యాశాఖ కృషి చేస్తోంది.

సత్వర పంపిణీకి చర్యలు



ఈ ఏడాది ఏప్రిల్‌లోనే పాఠ్య పుస్తకాలు ప్రింటింగ్ ప్రెస్ నుంచి జిల్లాలోని పుస్తక గోదాంకు రావడం ప్రారంభమైంది. మే నెలాఖరు నాటికి ఆయా జిల్లాల పరిధిలోని మండల స్టాక్ పాయింట్లకు సరఫరా చేస్తాం. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి విద్యార్థుల చేతిలో నూతన పాఠ్య పుస్తకాలు ఉండే విధంగా చర్యలు చేపడుతున్నాం.

– జి.నాగమణి, ఆర్‌జేడీ, పాఠశాల విద్యాశాఖ, కాకినాడ

క్లుప్తంగా

నేడు కో ఆర్డినేటర్ మిథున్‌రెడ్డి పర్యటన

జగ్గంపేట: ఉభయగోదావరి జిల్లాల వైఎస్సార్ సీపీ కో ఆర్డినేటర్ పి.మిథున్‌రెడ్డి జగ్గంపేటలో బుధవారం పలు కార్యక్రమాలలో పాల్గొంటారని మండల సచివాలయాల కన్వీనర్ బండారు రాజా తెలిపారు. ఉదయం 11 గంటల ప్రాంతంలో జగ్గంపేట శివారు కోనేటి వద్ద మిథున్‌రెడ్డికి ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ఆధ్వర్యంలో స్వాగతం పలుకుతామని, అక్కడ నుంచి జగ్గంపేట బస్టాండ్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తారని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు కార్యాలయంలో పార్టీ నేతల సమావేశంలో మిథున్‌రెడ్డి పాల్గొంటారని, పార్టీలో కొత్తగా చేరేవారికి కండువాలు కప్పి ఆయన స్వాగతం పలుకుతారని రాజా వివరించారు.

పూర్తయిన కోవిడ్ మాక్ డ్రిల్



జీజీహెచ్‌లో ఆక్సిజన్ ప్లాంట్లను పరిశీలిస్తున్న వైద్యాధికారుల బృందం

కాకినాడ క్రైం: కాకినాడ జీజీహెచ్‌లో నిర్వహించిన రెండు రోజుల మాక్‌డ్రిల్ మంగళవారం పూర్తయింది. జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ హేమలతాదేవి, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ హరి విజయకుమార్ ఆధ్వర్యంలో ఆర్ఎంసీ వైస్ ప్రిన్సిపాల్, అనస్థీషియా హెచ్‌వోడీ డాక్టర్ ఏ.విష్ణువర్ధన్, పల్మనాలజీ హెచ్‌వోడీ డాక్టర్ సూర్యకుమారి పర్యవేక్షణలో జరిగిన రెండవ రోజు మాక్ డ్రిల్‌లో కోవిడ్ పడకల పరిశీలన చేపట్టారు. పడకలకు అనుబంధంగా ఉన్న వెంటిలేటర్లు, ఆక్సిజన్ సరఫరాను పరిశీలించారు. ఆసుపత్రిలో ఉన్న అన్ని ఆక్సిజన్ ప్లాంట్‌లను పరిశీలించి వాటి పనితీరుపై ఆరా తీశారు. అంబులెన్సుల ప్రయాణానికి ఏర్పాట్లు, రోగులకు తక్షణమే వార్డుల్లోకి చేర్చేందుకు తగిన మానవ వనరుల ఏర్పాటుపై చర్చించారు. కోవిడ్ చికిత్స వేళ చేపట్టవలసిన పారిశుధ్య నిర్వహణపై సిబ్బందికి సూచనలు చేశారు. నర్సింగ్ సిబ్బందికి సూచనలు ఇచ్చి నాణ్యమైన వైద్య సదుపాయాలు అందేలా చూడాలని చెప్పారు. ఈ మాక్‌డ్రిల్‌లో జీజీహెచ్ డీసీఎస్ఆర్ఎంఓ డాక్టర్ అనిత, ఆర్ఎంవో డాక్టర్ రాహుల్, ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో డాక్టర్ రమేష్, అనస్థీషియా ప్రొఫెసర్ డాక్టర్ వింధ్య, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ గోపాలకృష్ణ, పల్మనాలజీ అసోసియేట్ డాక్టర్ రమ్య, నర్సింగ్ సూపరింటెండెంట్ పాల్గొన్నారు.

విదేశీ వర్సిటీలతో కోర్సుల ఒప్పందంతో ఉపాధి అవకాశాలు



సిలికానాంధ్ర యూనివర్సిటీ ప్రతినిధులతో కోర్సు నిర్వహణ బ్రోచర్ ఆవిష్కరిస్తున్న వీసీ ప్రసాదరాజు

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): విదేశీ వర్సిటీలతో వివిధ కోర్సులకు ఒప్పందం చేసుకోవడం ద్వారా దేశాల మధ్య విద్యా, ఉపాధి తదితర సంబంధాలు మరింత మెరుగుపడతాయని జేఎన్‌టీయూకే వీసీ డాక్టర్ జీవీఆర్ ప్రసాదరాజు పేర్కొన్నారు. అమెరికా కాలిఫోర్నియా యూనివర్సిటీ సిలికానాంధ్ర ప్రతినిధులు వీసీ ప్రసాదరాజుతో మంగళవారం వర్సిటీ సెనెట్ హాల్లో సమావేశమై ఒప్పంద కోర్సుపై సమీక్షించారు. జేఎన్‌టీయూకే, సిలికానాంధ్రలు ఉమ్మడిగా ప్రాజెక్టులు, పరిశోధన, ఫ్యాకల్టీ ఎక్స్ఛేంజ్, స్టడీటూర్స్, షార్ట్‌టర్మ్ కోర్సులు చేయడానికి పరిశ్రమల సహకారంతో జాయింట్ ఎంఎస్ ప్రోగ్రామ్‌లు చేపడుతున్నామని వీసీ ప్రసాదరాజు తెలిపారు. సిలికానాంధ్ర ప్రోవోస్ట్ రాజు చామర్తి మాట్లాడుతూ ఎంఎస్ కంప్యూటర్ సైన్స్ ప్రోగ్రాంలో ప్రతిభ గల విద్యార్థులకు ట్యూషన్ ఫీజు మినహాయింపు ఇస్తామని, పెయిడ్ ఇంటర్న్‌షిప్‌తో పాటు పరిశ్రమలలో పార్ట్‌టైం ఉపాధి కల్పిస్తామని, తద్వారా విద్యార్థులపై ఆర్థిక భారం పడదన్నారు. సిలికాన్ వ్యాలీలో ఉన్న పరిశ్రమలో ఇంటర్న్‌షిప్‌తో పాటు స్టార్టప్ ఐడియాలు ప్రోత్సహిస్తామన్నారు. ఈ సమీక్షలో రెక్టార్ కేవీ రమణ, రిజిస్ట్రార్ సుమలత, డీఏపీ మురళీకృష్ణ, ఫారిన్ వర్సిటీ డైరెక్టర్ శివనాగరాజు, డైరెక్టర్ వెంకటరెడ్డి, కంప్యూటర్ సైన్స్ డీన్ జి.వెంకట్, ప్రిన్సిపాల్ కృష్ణప్రసాద్, జేవీఆర్ మూర్తి పాల్గొన్నారు.

'నన్నయ'లో డిప్లమా ఇన్ కూచిపూడి కోర్సు

రాజానగరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీలో నూతనంగా ప్రారంభిస్తున్న డిప్లమా ఇన్ కూచిపూడి కోర్సులో ప్రవేశానికి ఈ నెల 24న కౌన్సెలింగ్ నిర్వహించనున్నామని రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ తెలిపారు. ఇందుకు సంబంధించిన బ్రోచర్‌ని మంగళవారం విడుదల చేశారు. కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ఆధ్వర్యంలో పార్ట్ టైమ్ కోర్సుగా ఈ నూతన విద్యా సంవత్సరం నుంచి ప్రవేశపెట్టనున్నారు. ఈ నెల 3 నుంచి రూ.250 ఫీజుతో ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. 18లోగా వచ్చిన వాటికి 24న కౌన్సెలింగ్ నిర్వహించి, అడ్మిషన్లు చేసుకుంటారు. ఆ సమయంలో మరో రూ.250 చెల్లించవలసి ఉంటుంది.

మహిళా అభ్యర్థులకు అవకాశం : ఏడాది కాల వ్యవధితో కూడిన డిప్లమా ఇన్ కూచిపూడి (పార్ట్ టైమ్) కోర్సులో చేరేందుకు ఇంటర్మీడియెట్, డిప్లమా పూర్తి చేసిన మహిళలు ఈ కోర్సుకు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని ఆ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. 20 సీట్లతో ప్రారంభిస్తున్న ఈ కోర్సులో 10 సీట్లు యూనివర్సిటీ క్యాంపస్‌లోని విద్యార్థినులకు, మిగిలిన 10 బయటి వారికి కేటాయిస్తారు. దరఖాస్తుదారులు డాన్సులో సర్టిఫికెట్ కోర్సు చేసివుంటే ఎంపికలో ప్రాధాన్యం ఉంటుంది. వారంలో మూడు రోజులు మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు శిక్షణ ఇస్తారు. ఇతర వివరాలకు డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ 0883256611/ 9912662500కి ఫోన్ చేసి తెలుసుకోవచ్చు. లేదా యూనివర్సిటీ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చు. ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.టీకే, డాన్స్ కోర్సు కోఆర్డినేటర్ డాక్టర్ కె.రాజరాజేశ్వరీదేవి పాల్గొన్నారు.

ముగిసిన రాష్ట్ర స్థాయి పురోహితుల క్రికెట్ పోటీలు

- విజేత ఖమ్మం
- రన్నరర్‌గా కాకినాడ



విజేత జట్టుకి మెమెంటో అందజేస్తున్న చౌటుపల్లి వీరన్న

కొవ్వూరు: ఐ.పంగిడి గ్రామంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి పురోహితుల క్రికెట్ టోర్నమెంటులో ఖమ్మం జిల్లా జట్టు విజేతగా నిలిచింది. ఈ నెల 5వ తేదీ ప్రారంభమైన ఈ పోటీలు మంగళవారంతో ముగిశాయి. కాకినాడ జట్టు రన్నరర్‌గా నిలిచింది. విజేత జట్టుకి రూ.40 వేలు, రన్నరర్స్‌కి రూ.25వేలు చొప్పున నగదు పారితోషికం, జ్ఞాపికలు అందజేశారు. జిల్లా వైఎస్సార్ సీపీ యువజన విభాగం అధ్యక్షుడు చౌటుపల్లి వీరన్న, సర్పంచ్ గోశాల నాగార్జున చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. రాష్ట్ర పురోహిత సంఘం అధ్యక్షుడు వారణాసి హనుమంతశర్మ, సంఘ సభ్యులు విస్సాప్రగడ ప్రతాప్, కృష్ణంపల్లి అనిల్, బొందలపాటి సుబ్రహ్మణ్య శర్మ, రాళ్లపల్లి సాయి పాల్గొన్నారు.

బతుకు తెరువుకు వచ్చి..

ఎచ్చెర్ల క్యాంపస్: బతుకు తెరువుకు జిల్లాకు వచ్చిన ఓ వ్యక్తి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యాడు. కాకినాడ జిల్లా పెనుగుదురుకు చెందిన తుమ్మలపల్లి సత్తిబాబు (43) పచ్చళ్లు, గృహ అవసరాల సామగ్రి అమ్ముతుంటాడు. కొన్నేళ్ల కిందట శ్రీకాకుళం వలస వచ్చి హయాతీనగరం సమీపంలో కుటుంబంతో కలిసి నివాసముంటున్నాడు. మంగళవారం ఎప్పట్లాగే తన ద్విచక్ర వాహనంపై పచ్చళ్ల విక్రయానికి వెళ్తుండగా కేశవరావుపేట పంచాయతీ కింతలి మిల్లు సమీపంలో జాతీయ రహదారిపై ఒడిశా నుంచి విశాఖపట్నం వెళుతున్న కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో సత్తిబాబు అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునికి భార్య దుర్గా వరలక్ష్మి, కుమార్తె మల్లేశ్వరి, కుమారుడు సురేష్ ఉన్నారు. ఇంటి పెద్దదిక్కు మృతి చెందటంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

ఆత్మహత్యాయత్నం

సీతానగరం: రఘుదేవపురానికి చెందిన 23 ఏళ్ల పిసిని కిషోర్ గడ్డిమందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. ఈనెల 10వ తేదీ రాత్రి భోజనం సమయంలో కూర విషయంలో తండ్రితో ఘర్షణ పడిన అతడు మనస్తాపంతో గడ్డిమందు తాగాడు. వెంటనే 108లో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

రామచంద్రపురం రూరల్: మండలంలోని వేగాయమ్మపేటకు చెందిన పితాని శ్రీనివాస్ (35) సోమవారం విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. ద్రాక్షారామ ఎస్సై బి.వినోద్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పితాని శ్రీనివాస్, అతని సోదరుడు పితాని నాగేశ్వరరావులు గత కొంతకాలంగా వేగాయమ్మపేట చందమామ వెంచర్స్ వద్ద వాటర్ సర్వీసింగ్ సెంటర్ నిర్వహిస్తున్నారు. సోమవారం రాత్రి 7 గంటలకు బైక్‌కి వాటర్ సర్వీసింగ్ చేస్తుండగా ఒక్కసారిగా విద్యుత్ షాక్‌కు గురై కేక పెట్టాడు. స్థానికులు అతడిని రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు పరీక్షించి ధ్రువీకరించారు. ఆసుపత్రి సమాచారం మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ధవళేశ్వరం: గ్రామంలోని మార్కెట్ సెంటర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. ఈ సంఘటనకు సంబంధించి ధవళేశ్వరం పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వేమగిరి గట్టుకు చెందిన నేతల వీర్రాజు తన స్నేహితుడితో కలిసి ధవళేశ్వరం మార్కెట్‌కు వస్తుండగా ధవళేశ్వరం నుంచి వేమగిరి వెళుతున్న టాటా ఏస్ వాహనం అతి వేగంగా వచ్చి ఢీకొట్టింది. దీంతో గాయపడ్డ నేతల వీర్రాజు, అతడి స్నేహితుడిని స్థానికులు 108లో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్సై వి.క్రాంతికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తుని పురపాలక సంఘం

ఆర్‌సి నెం.888/2017/ఇ1 తేది. 11-04-2023

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు

తుని పురపాలక సంఘము నందు 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి 1 పని మరియు సాధారణ నిధుల నుండి 15 పనులు చేపట్టి పూర్తి చేయుటకు 'ఇ' ప్రొక్యూర్‌మెంటు ప్లాట్‌ఫారంపై టెండరు ఆహ్వానించడమైనది. సదరు టెండరుకు సంబంధించిన ఇతర వివరములు ది. 12-04-2023 ఉదయం గం.11-00 నుండి www.apeprocurement.gov.in వెబ్‌సైట్‌లో చూడగలరు.

సంప్రదించవలసిన చిరునామా : కమిషనరు, తుని మున్సిపాలిటీ

ఫోన్ నెం.: 98499 05806, 08854-253506. e-mail : tunimunicipality@gmail.com

సం/- **బి.జి.ఎస్.పి.రాజు**, కమిషనరు, తుని పురపాలక సంఘం

సాక్షి క్లాసిఫైడ్స్



Real Estate

PLOT FOR SALE


■ రాజమండ్రి దివాన్ చెరువు '81'గ॥ E/F స్థలం 5 లక్షలు మాత్రమే. DTCP అప్రూవ్డ్ 128 గ॥ స్థలములు సులభ వాయిదా పద్ధతిలో అమ్మకం. ఫోన్ : 98850 28899, 98850 88869 [V- 1813]

■ కాకినాడ మాధవపట్నం బ్రిడ్జికి 2 1/2 కి.మీ దూరంలో రామేశ్వరం ధర్మరాజుగారి లేఅవుట్‌లో East & West Facing స్థలాలు అమ్మబడును. ✆: 77949 46139 [R-1188134]



Services

BUSINESS OFFER



■ Globale avanu కంపెనీకి ప్రాతినిధ్యం వహించడానికి ఆంధ్రప్రదేశ్ & తెలంగాణలలో తగిన అర్హతను కల్గి మంచి నైపుణ్యం కలిగిన ఏజెంట్స్ కావలెను. మంచి జీతం & Incentives. ✆ 7428038734 [T-1201073]

■ ప్రముఖ షవర్మా కంపెనీ ఫ్రాంచైజీ కొరకు సంప్రదించగలరు. మంచి రాబడి గల ఫ్రాంచైజీలు కూడా మా వద్ద కలవు. వివరాలకు సంప్రదించండి. 93906 54211. [N-1216494]

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

GOLD FINANCE



■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-781956]



Wanted

■ **Wanted Lady** Receptionist, Accountant, Collection Boys ofr a Chit Fund company at Vidyuth Nagar, Kakinada. Cont 90595 73222, 79898 79447 [R-02]

■ **S.S.P. PVt. LTD** సంస్థ రాజమండ్రి నందు ఫోటోషాప్ మరియు కంప్యూటర్ అనుభవం కలిగిన యువతి / యువకులు కావలెను. ✆ : 9000 960 461 [R-4618]

■ Govt. అనుబంధ ప్రాజెక్ట్‌లో ప్రైవేట్ లేక అవుట్ సోర్సింగ్ పద్ధతిన పనిచేయుటకు అభ్యర్థులు కావలెను. డ్రైవర్స్, సూపర్ వైజర్స్ మండలాల వారిగా రాష్ట్రమంతా కావలెను. Qul: డిగ్రీ, ✆ : 76611 62211 [R-1154761]

■ ఉద్యోగ అవకాశాలు. ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ సువర్ణ భూమి (వైజాగ్) లో ఆకర్షణీయమైన జీతంతో ఉద్యోగాలు కలవు.Fixed Salary (15000 నుండి 30000 వరకు) + Incentives (No Targets) సంప్ర: 93477 25698, 70988 15149 [P-1214914]

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం, జీ: 16K-18K విజయవాడ. ఫోన్: 9640528899, 9640648899 [H-793409]

■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోవడానికి స్త్రీలు/ పురుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, RMP, Dr., Q: 5th - డిగ్రీ. 10-30 వేల జీతం, భో+రూం ఫ్రీ, Hyd. Ph: 7995984445 [H-16]

■ మర్చంట్ నేవీలో ఖాళీలు పురుషుల కోసం డైరెక్ట్ షిప్పింగ్ కంపెనీ ఖాళీలు. విభాగం: ఇంజిన్, డెక్, కుక్. వయసు : 18-28. అర్హత:10వ తరగతి ఉత్తీర్ణత & అంతకంటే ఎక్కువ. Makira Marine Services Pvt. Ltd. Hyderabad (Telangana), Palakkad (Kerala) Ph: 6238686422. [H-796771]

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు సాక్షి క్లాసిఫైడ్స్
నాలుగు లైన్లకు రూ. : 400/-
అదనపు లైనుకు రూ. : 90/-
GST 5% Extra
సర్వే నెం.264, ADB రోడ్, రాజానగరం.
ఫోన్స్: 0883-2483010

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రాంతీయ కార్యాలయం - కాకినాడ, డోర్ నెం.13-1-61/61/1, కాత్యాయని కాంప్లెక్స్, 2వ అంతస్తు, మెయిన్‌రోడ్, కాకినాడ.

స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)ల నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం. 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు)

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు "ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)"లకు ప్రత్యేకముగా తెలుపునది ఏమనగా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారిచే లాంఛనంగా స్వాధీనం తీసుకొనబడిన బ్యాంక్ తనఖాలో / ఛార్జీలో ఉన్న దిగువ పేర్కొన్న స్థిరాస్తిని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదారులు బకాయి పడిన దిగువ తెలిపిన బకాయిలు మొత్తం + వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులతో సహా సదరు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తులను "ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నదో అలాగే" పద్ధతిలో తేది: 26-04-2023 న అమ్మకం చేయుటకు నిర్ణయించినారు.

ఇ-వేలం తేది & సమయం: 26-04-2023, ఉ॥ 11.00 గం॥ నుండి మ॥ 03.00 గం॥ వరకు ధరావత్తు సమర్పించుటకు చివరి తేది: 25-04-2023

ఋణగ్రహీతలు / హామీదారులు / సహ ఋణగ్రహీతలు, బకాయి మరియు రిజర్వుధర, ధరావత్తు వివరములు దిగువ తెలుపబడినవి.

యానాం బ్రాంచ్, యానాం (మొబైల్: 94946 94802)

1 ఋణగ్రహీతలు మరియు హామీదారులు: మెస్సర్స్ వెంకటరామ ఆగ్రోటెక్, డి.నెం. 6-68, అడవిపొలం, యానాం, పాండిచ్చేరి-533464. 2) శ్రీ చేకూరి వీర వెంకట పద్మాకర చౌదరి, మెస్సర్స్ వెంకటరామ ఆగ్రోటెక్ వారి మేనేజింగ్ పార్టనర్, జిక్రియ నగర్, యానాం, పాండిచ్చేరి -533464. 3) శ్రీ చేకూరి రామారావు, తండ్రి: పెద్దరాజు, మెస్సర్స్ వెంకటరామ ఆగ్రోటెక్ వారి పార్టనర్, జిక్రియ నగర్, యానాం, పాండిచ్చేరి-533464. 4) శ్రీమతి చేకూరి వీర వెంకట సూర్య ప్రభావతి, భర్త: రామారావు, మెస్సర్స్ వెంకటరామ ఆగ్రోటెక్ వారి పార్టనర్, జిక్రియ నగర్, యానాం, పాండిచ్చేరి-533464. 5) శ్రీమతి చేకూరి రాణి, భర్త: వీర వెంకట పద్మాకర చౌదరి, మెస్సర్స్ వెంకటరామ ఆగ్రోటెక్ వారి పార్టనర్, జిక్రియ నగర్, యానాం, పాండిచ్చేరి-533464. హామీదారులు: 1) శ్రీ చేకూరి వీర వెంకట పద్మాకర చౌదరి, మెస్సర్స్ వెంకటరామ ఆగ్రోటెక్ వారి మేనేజింగ్ పార్టనర్, జిక్రియ నగర్, యానాం, పాండిచ్చేరి-533464. 2) శ్రీ చేకూరి రామారావు, తండ్రి: పెద్దరాజు, మెస్సర్స్ వెంకటరామ ఆగ్రోటెక్ వారి పార్టనర్, జిక్రియ నగర్, యానాం, పాండిచ్చేరి-533464. 3) శ్రీమతి చేకూరి వీర వెంకట సూర్య ప్రభావతి, భర్త: రామారావు, మెస్సర్స్ వెంకటరామ ఆగ్రోటెక్ వారి పార్టనర్, జిక్రియ నగర్, యానాం, పాండిచ్చేరి-533464. 4) శ్రీమతి చేకూరి రాణి, భర్త: వీర వెంకట పద్మాకర చౌదరి, మెస్సర్స్ వెంకటరామ ఆగ్రోటెక్ వారి పార్టనర్, జిక్రియ నగర్, యానాం, పాండిచ్చేరి-533464. 5) శ్రీమతి దొప్పలపూడి రమామణి, భర్త: బసవ రాజేంద్ర ప్రసాద్, 5-123/సి 3 దగ్గర, సాయి గణేష్ గార్డెన్స్, తిమ్మాపురం, కాకినాడ. 6) శ్రీమతి జాస్తి వీర రాఘవ శైలజ, భర్త: శ్రీనివాస అమృత కుమార్, యూసుఫ్ గూడ, బ్లాక్2, ఎఫ్.నెం. 605, శ్రీనివాస గ్రామం, అహ్మద్ పంక్షన్ హాల్ ఎదురుగా, హైదరాబాద్. 7) శ్రీమతి చేకూరి ఉషాదేవి, డి.నెం. 5-123, శ్రీ గణేష్ గార్డెన్స్, తిమ్మాపురం, కాకినాడ. 8) శ్రీ కంచిబోయిన వెంకట యలకరావు, తండ్రి: వెంకట రావు, డి.నెం. 9-1-133/3, కత్తులగూడెం, పిఠాపురం, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా. 9) శ్రీమతి కరగని అనంతలక్ష్మి, భర్త: సత్తిబాబు, డి.నెం. 3-25, అల్లాడ వారి వీధి, ద్వారపూడి. 10) శ్రీమతి కంచిబోయిన నాగమణి, భర్త: వెంకటరావు, డి.నెం.9-1-133/3, కత్తులగూడెం, పిఠాపురం, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా. బకాయి మొత్తం: తేది.31.12.2022 నాటికి రూ.32,56,63,568.68 పై. (అక్షరాల ముప్పై రెండు కోట్ల యాభైఆరు లక్షల అరవైమూడు వేల ఐదు వందల అరవై ఎనిమిది రూపాయలు అరవై ఎనిమిది పైసలు మాత్రమే)

స్థిరాస్తి వివరములు: ఆస్తి నెం.1: తూర్పు గోదావరి జిల్లా, సామర్లకోట సబ్ రిజిస్ట్రీ, కాకినాడ రూరల్ మండలం, తిమ్మాపురం గ్రామం మరియు గ్రామ పంచాయితీ, నాగిరెడ్డి లేఅవుట్ సర్వే.నెం. 10/6, 11/3, 12/1, 12/2, 12/3, యల్.పి.నెం. 126/99, ప్లాట్ నెం. 53, బ్లాక్ నెం.డిలోని 226.11 చ॥గ॥ల రెసిడెన్షియల్ సెమి అర్బన్ ఖాళీ భూమి శ్రీ చేకూరి వీర వెంకట పద్మాకర చౌదరి గారి పేరున కలదు. హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 52లోని స్థలం, దక్షిణం: 33 అ॥ల రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 54లోని స్థలం, పడమర: 33 అ॥ల రోడ్డు.

రిజర్వుధర: రూ.22,61,000/-	ధరావత్తు: రూ.2,26,100/-	బిడ్ పెంపుదల: రూ.20,000/-

ఆస్తి నెం. 2: తూర్పు గోదావరి జిల్లా, సామర్లకోట సబ్ రిజిస్ట్రీ, కాకినాడ రూరల్ మండలం, తిమ్మాపురం గ్రామం మరియు గ్రామ పంచాయితీ, నాగిరెడ్డి లేఅవుట్ సర్వే.నెం. 10/6, 11/3, 12/1, 12/2, 12/3, యల్.పి.నెం. 126/99, ప్లాట్ నెం. 52, బ్లాక్ నెం.డిలోని 202 చ॥గ॥ల రెసిడెన్షియల్ సెమి అర్బన్ ఖాళీ భూమి శ్రీమతి జాస్తి వీర రాఘవ శైలజ గారి పేరున కలదు. హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 51లోని స్థలం, దక్షిణం: ప్లాట్ నెం. 53లోని స్థలం, తూర్పు: ప్లాట్ నెం. 55లోని స్థలం, పడమర: 33 అ॥ల రోడ్డు.

రిజర్వుధర: రూ.20,02,000/-	ధరావత్తు: రూ.2,00,200/-	బిడ్ పెంపుదల: రూ.20,000/-

ఆస్తి నెం.3: తూర్పు గోదావరి జిల్లా, పిఠాపురం మండలం, చిత్రాడ గ్రామం మరియు పంచాయితీ, పట్టా నెం. 9, సర్వే నెం.219/1, 219/2లోని 1452 చ॥గ॥లు + 1452 చ॥గ॥లు (2904 చ॥గ॥) రెసిడెన్షియల్ సెమి అర్బన్ ఖాళీ భూమి 1) శ్రీమతి కంచిబోయిన నాగమణి, 2) శ్రీ కంచిబోయిన వెంకట యలక రావు, 3) శ్రీమతి కరగని అనంతలక్ష్మి (లేటు శ్రీ కంచిబోయిన వెంకటరావు గారి చట్టపరమైన వారసులు) మరియు ప్రాతినిధ్యం వహిస్తున్న జిపిఏ హోల్డర్: శ్రీ చేకూరి వీర వెంకట పద్మాకర చౌదరి వారి పేరున కల ఆస్తి. హద్దులు: ఉత్తరం: పిల్లల ప్రజల భూమి, దక్షిణం: పుంత, తూర్పు: రోడ్డు, పడమర: చిట్టూరి వారి ఆస్తి.

రిజర్వుధర: రూ.87,12,000/-	ధరావత్తు: రూ.8,71,200/-	బిడ్ పెంపుదల: రూ.20,000/-

రమణయ్యపేట బ్రాంచ్, కాకినాడ (మొబైల్: 79746 36300)

2 ఋణగ్రహీతలు మరియు హామీదారులు: ఋణగ్రహీత: యాజమాన్య సంస్థ 1) మెసర్స్ కృప ఇండస్ట్రీస్ అండ్ మార్కెటింగ్, ప్లాట్ నెం.4-A18, ఇండస్ట్రియల్ పార్క్, APIIC-IALA, ఫేజ్-I, పెద్దాపురం-533437. 2) ఏసుగు (నలాది) కృష్ణకుమారి, భర్త: వై.కె.వి.యస్.శర్మ, ప్లాట్ నెం.4-A18, ఇండస్ట్రియల్ పార్క్, APIIC-IALA, ఫేజ్-I, పెద్దాపురం-533437. 3) శ్రీ ఏసుగు కె.వి.వి.శర్మ, తండ్రి: వెంకటరత్నం, ప్లాట్ నెం.4-A18, ఇండస్ట్రియల్ పార్క్, APIIC-IALA, ఫేజ్-I, పెద్దాపురం-533437. 4) హామీదారు: కుమారి సీకోటి సుధ, తండ్రి: నాగరత్నం, డోర్ నెం. 1-167, మధురానగర్, యస్.అచ్యుతాపురం, కాకినాడ-533004. బకాయి మొత్తం: తేది.17-09-2022 నాటికి రూ.78,58,864/- (అక్షరాల డెబ్బై ఎనిమిది లక్షల యాభై ఎనిమిది వేల ఎనిమిది వందల అరవై నాలుగు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, కాస్ట్ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

స్థిరాస్తి వివరములు: తూర్పు గోదావరి, కాకినాడ, కాకినాడ రూరల్ మండలం, వాకలపూడి గ్రామము, యల్‌పి నెం. 149A & 153/85, నవీన డోర్ నెం. 1-204, పాత సర్వే నెం.212, రీ సర్వే నెం.212/4, సబ్ డివిజన్ సర్వే నెం.212/4B నందు ఏసుగు (నలాది) కృష్ణకుమారికి చెందిన 311.11 చ॥గ॥ విస్తీర్ణము గల ప్లాట్ నెం.25 సెమీ అర్బన్ ఖాళీ స్థలమునకు సంబంధించిన యావత్తు. దీనికి హద్దులు: తూర్పు: 40 అ॥ వెడల్పుగల రోడ్డు; పడమర: ప్లాట్ నెం.20 కలిగిన స్థలము; ఉత్తరం: ప్లాట్ నెం.24 కలిగిన స్థలము; దక్షిణం: 33 అ॥ వెడల్పుగల రోడ్డు.

రిజర్వుధర: రూ.34,22,000/-	ధరావత్తు: రూ.3,42,200/-	బిడ్ పెంపుదల: రూ.50,000/-

రామారావుపేట బ్రాంచ్, కాకినాడ (మొబైల్: 78946 25511)

3 ఋణగ్రహీతలు మరియు హామీదారులు: శ్రీ పొంగడ్ల కృపారత్నం, తండ్రి: జాన్ భాస్కరరావు, 1-54(A), గుర్తేడు, వై రామవరం మండలం-533483, తూర్పు గోదావరి జిల్లా, ఏపి. కో ఆప్లికెంట్: శ్రీ పిల్లి సుధాకర్‌బాబు, తండ్రి: రాజారత్నం, సీనియర్ అసిస్టెంట్ యమ్‌పిపి, మారేడుమిల్లి, తూర్పు గోదావరి జిల్లా, ఆర్‌సిపి, కాకినాడ, వి‌ఆర్ పురం-533288, తూర్పు గోదావరి జిల్లా, ఏపి. బకాయి మొత్తం: తేది.28-02-2022 నాటికి రూ.24,34,949/- (అక్షరాల ఇరవై నాలుగు లక్షల ముప్పై నాలుగు వేల తొమ్మిది వందల నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, కాస్ట్ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

స్థిరాస్తి వివరములు: తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ, కాకినాడ సబ్-రిజిస్ట్రీ, గంగనాపల్లి గ్రామము మరియు గ్రామపంచాయతీ, పూర్వము సర్వే నెం.78/1, ప్రస్తుత సర్వే నెం.91/1 నందు మొత్తం 1.10 ఎకరములలో 0.50 ఎకరములలో లేదా 2420 చ॥గ॥ల స్థలము తూర్పుదిశలో 888 చ॥గ॥ లేదా 742.48 చ॥మీ॥ విస్తీర్ణము గల స్థలము మరియు భవనము ఈ దిగువ హద్దులలో: తూర్పు: 22 అ॥ వెడల్పుగల రోడ్డు; దక్షిణం: ఇతరుల యొక్క స్థలము; పడమర: యమ్.జార్జ్ రాజారత్నంకు చెందిన స్థలము; ఉత్తరం: ఇతరుల యొక్క స్థలము. ఈ హద్దుల మధ్యలో 888 చ॥గ॥ మొత్తం విస్తీర్ణములో అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగమైన 85 చ॥గ॥ లేదా 71.07 చ॥మీ॥, గంగనాపల్లి, శ్రీ వీరభద్ర నివాస్, గ్రౌండ్ ఫ్లోర్ జి 1 అన్ని ఉమ్మడి మార్గములు, నీటి మార్గములు, ఇతర అన్ని అనుషంగిక హక్కులతో సహా యావత్తు ఈ దిగువ హద్దులలో: తూర్పు: ఉమ్మడి పార్కింగ్ ఏరియా; పడమర: ఇతరుల యొక్క ఆస్తి; ఉత్తరం: ప్లాట్ జి-2; దక్షిణం: ఎగ్రికల్చరల్ యొక్క మిగిలిన స్థలము.

రిజర్వుధర: రూ.24,34,000/-	ధరావత్తు: రూ.2,43,400/-	బిడ్ పెంపుదల: రూ.10,000/-

4 ఋణగ్రహీతలు మరియు హామీదారులు: శ్రీ యాలంగి సత్యప్రసాద్, తండ్రి: కృష్ణమూర్తి, హెచ్.నెం. 64-14-7/3, ప్రతాప్‌నగర్, కాకినాడ-533001, తూర్పు గోదావరి జిల్లా, ఏపి. కో అప్లికెంట్: శ్రీ అద్దాల శ్రీనివాసరావు, తండ్రి: సూర్యప్రకాశరావు, Q No J 4 R & B క్వార్టర్స్, సీతామ్మధార, విశాఖపట్నం-530016, విశాఖపట్నం జిల్లా, ఏపి. బకాయి మొత్తం: తేది.16-03-2022 నాటికి రూ.31,58,546/- (అక్షరాల ముప్పైఒక్క లక్షల యాభై ఎనిమిది వేల ఐదు వందల నలభై ఆరు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, కాస్ట్ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

స్థిరాస్తి వివరములు: కాకినాడ, ట్రైనర్‌పేట, పేండ్రిపోలువారి వీధి, బ్లాక్ నెం.23, న్యూ వార్డు నెం.4, డి.నెం. 23-6-16, టి.యస్.నెం.504 నందు మొత్తం 172.33 చ॥గ॥ విస్తీర్ణములో అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగమైన 57.44 చ॥గ॥ మరియు 900 చ॥అ॥ ప్లింత్ ఏరియాలోని సిమెంట్ రెండవ అంతస్తుకు సంబంధించిన యావత్తు. 172.33 చ॥గ॥ మొత్తం విస్తీర్ణమునకు హద్దులు: ఉత్తరం: 22.00 అ॥ లేదా 6.71 మీ॥ రోడ్డు; తూర్పు: 71.00 అ॥ లేదా 21.65 మీ॥ డోర్ నెం.23-5-21/1, పొట్నూరి రత్నమ్మ యొక్క ఇల్లు; దక్షిణం: 22.00 అ॥ లేదా 6.71 మీ॥ పడాల హరగోపాలరెడ్డి స్థలము; పడమర: 70.0 అ॥ లేదా 21.34 మీ॥ మండవలి పీపుల్ యొక్క సరిహద్దు గోడ. ఈ హద్దుల మధ్యలో 172.33 చ॥గ॥ మొత్తం విస్తీర్ణములో అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగమైన 57.44 చ॥గ॥ లేదా 48.02 మీ॥, శ్రీ యాలంగి సత్య ప్రసాద్‌కు చెందిన రెండవ అంతస్తు ఏరియా. రెండవ అంతస్తు మొత్తమునకు హద్దులు: తూర్పు: శూన్యాకాశము; పడమర: శూన్యాకాశము; ఉత్తరం: ఉమ్మడి వరండా; దక్షిణం: శూన్యాకాశము. ఉమ్మడి సదుపాయలు అనగా ఓవర్‌హెడ్ ట్యాంక్, సెప్టిక్ ట్యాంక్, స్టైర్స్, ఓపెన్ టెర్రస్, పార్కింగ్ మొ॥, అందరికి ఉమ్మడి ఉన్నవి.

రిజర్వుధర: రూ.31,58,000/-	ధరావత్తు: రూ.3,15,800/-	బిడ్ పెంపుదల: రూ.10,000/-

స్టాట్యుటరీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)/రూల్ 9(1)ల ప్రకారం చట్టబద్ధమైన 15 రోజుల విక్రయ నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క 8(6) / రూల్ 9(1) క్రింద పై ఋణం తీసుకొన్న ఋణగ్రహీత/లు మరియు హామీదారు/లకు పైన తెలిపిన తేదీన ఇ-వేలం జరుపబడుతుందని జారీ చేయబడుతున్న నోటీసుగా కూడా దీనిని పరిగణించాలి.

అమ్మకం యొక్క సవివరమైన, నియమ నిబంధనల కోసం ఈ వెబ్‌సైట్స్ www.unionbankofindia.co.in or https://ibapi.in/Sale_Info_Home.aspx మరియు ఇ-వేలం పోర్టల్: వెబ్‌పోర్టల్: https://www.mstcecommerce.com/auctionhome/ibapi లో సందర్శించగలరు

తేది: 11-04-2023, ప్రదేశము: కాకినాడ సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా